క్లుప్తంగా

ఓటు వజ్రాయుధం వంటిది



మాట్లాడుతున్న ఎన్‌సీసీ కమాండెంట్ ఆఫీసర్ కల్నల్ నవీన్‌యాదవ్

సత్తుపల్లిరూరల్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని.. ప్రతిఒక్కరు ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని ఎన్‌సీసీ కమాండెంట్ ఆఫీసర్ కల్నల్ నవీన్‌యావద్ అన్నారు. సత్తుపల్లిలో మంగళవారం ప్రభుత్వ హైస్కూల్ ఏఎన్‌ఓ ఎండీ షాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యాన ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్‌సీసీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమార్, హెచ్‌ఎం యాకోబు, ఎన్‌సీసీ కేర్‌టేకర్ రవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



భీమవరంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఎర్రుపాలెం: మండలంలో సమస్యాత్మక గ్రామాలైన అయ్యవారిగూడెం, భీమవరం గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల క్రమంలో ఓటర్లకు భరోసా ఇచ్చేందుకు గానూ మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసీపీ సీసీఎస్ రవికుమార్, మధిర సీఐ జె.వసంత్‌కుమార్, స్థానిక ఎస్సై ఎం.సురేష్‌తో పాటు 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

తపాలా సేవలు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న పోస్టల్ శాఖ ఐపీఓ బాజీ

ఎర్రుపాలెం: గ్రామీణ తపాలా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ మధిర డివిజన్ ఐపీఓ బాజీ కోరారు. మంగళవారం మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో నిర్వహించిన ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల్లో అందుతున్న లావాదేవీలన్నీ కూడా.. పోస్టాఫీసుల లో ఉన్నాయన్నారు. డిపాజిట్ సేవలు, ఇన్సూరెన్స్ సేవలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పేమెంట్స్, పీఎం సీఎం సహాయక రైతుబంధు, సుకన్య తదితర పథకాల్లో చేరి లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది ఉదయ నవీన్, గోపాలకృష్ణ, మణికంఠ, గ్రామీణ బీపీఎంలు, జీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వృథా కానివ్వం



మాట్లాడుతున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి: అమరుల త్యాగాలు వృథా కానివ్వమని, వారు చూపిన ఆశయ సాధనలో కొనసాగుతూ, హక్కులకై పోరాడుతామని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని టేకులగూడెం గ్రామంలో ప్రజాపంథా సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సమ సమాజ స్థాపన కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనసూయ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండల కార్యదర్శి రాకేష్, నాయకులు తేజ్యానాయక్, సక్రు, భాస్కర్, లకుపతి, రంగ్యా, పాపారావు, కనకరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు



బైండోవర్ కేసులు నమోదు చేస్తున్న తహసీల్దార్ గంటా ప్రతాప్

పెనుబల్లి: నల్లబెల్లం, పటిక విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గంటా ప్రతాప్ దుకాణాదారులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కిరాణా దుకాణాలు నిర్వహిస్తున్న 23 మందిపై ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ కేసులు నమోదు చేశారు. నల్లబెల్లం, పటికను నిల్వ ఉంచినా, విక్రయించినా ఆరు నెలలు జైలుశిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఎస్సై వెంకట్, హెచ్‌సీ భాస్కర్‌రావు, హెచ్‌సీ శ్రీనివాసరావు, ఈసీ ప్రేమ్ కుమార్, హెచ్‌సీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



శ్రీనిధి స్కూల్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు



నారాయణ స్కూల్‌లో..



ఠాగూర్ స్కూల్‌లో..

ప్రతిభకు మెట్టు..

- ఉత్సాహంగా 'సాక్షి' స్పెల్ బీ
- పోటీ పరీక్షలకు దోహదమని వెల్లడి
- హాజరైన పలు పాఠశాలల విద్యార్థులు
- అభినందనలు తెలిపిన యాజమాన్యం

మధిర: ఆంగ్ల భాషపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు 'సాక్షి'మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ బీ ప్రాథమిక స్థాయి పరీక్షకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించింది సోమవారం మధిర పట్టణంలోని భరత్, శ్రీనిధి, ఠాగూర్, నారాయణ బెస్ట్ ఫౌండేషన్ పాఠశాలల్లో జరిగిన స్పెల్ బీ పరీక్షకు విద్యార్థులు హాజరయ్యారు. ఆయా పాఠశాలల్లో ప్రశ్నాపత్రాలను విద్యాసంస్థల నిర్వాహకులు శీలం విద్యాలత వెంకటరెడ్డి, బి.అంజన్ బాబు, యన్నం మధుసూదన్ రెడ్డి, బోనగిరి నారాయణరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నతనం నుంచే పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవిధంగా, వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు 'సాక్షి'చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. సాక్షి మీడియా ప్రతి ఏటా ఈ పరీక్షలను పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించి, విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. అదే విధంగా మంగళవారం స్థానిక శ్రీనిధి, ఠాగూర్, నారాయణ స్కూల్స్‌లో మ్యాథ్ బి పరీక్ష జరిగింది.

ఆంగ్లంపై పట్టు ఏర్పడుతుంది..



ఈ స్పెల్ బీ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషపై పట్టు తప్పనిసరవుతోంది. ఈ పరీక్షల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుంది. సాక్షి ఆధ్వర్యంలో స్పెల్ బీ, మ్యాథ్ బీ పరీక్షలు ఏర్పాటు చేసినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు.

– శీలం విద్యాలత వెంకటరెడ్డి, భరత్ స్కూల్ అధినేత

పోటీ పరీక్షలకు దోహదం..



స్పెల్ బీ పరీక్ష భవిష్యత్ పరీక్షలకు దోహదపడుతుంది. ప్రశ్నాపత్రం తీసుకున్న సమయం నుంచి ముగింపు వరకు ప్రశ్నల వారీగా ఎంత సమయం కేటాయించాలనే అంశంపై అవగాహన కలిగింది. రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి పరీక్షలు నిర్వహించాలి.

– ఆర్.శ్రీవల్లి, 9వ తరగతి, నారాయణ స్కూల్

మరింతగా ప్రోత్సహించాలి..



ఇంగ్లీష్ పదాలను ఎలా ఉచ్చరించాలో స్పెల్ బీ పరీక్ష రాయడం ద్వారా తెలిసింది. భవిష్యత్‌లో జరిగే పరీక్షల్లో పొరపాటు జరగకుండా ఉండేందుకు మరిన్ని పరీక్షలు నిర్వహించాలి. విద్యార్థులను మరింతగా ప్రోత్సహించాలి.

– బి.అరవింద్ కుమార్, 9వ తరగతి, నారాయణ స్కూల్

గణితంపై ఆసక్తి..



పోటీ పరీక్షలో పాల్గొనడంతో గణితంపై ఆసక్తి పెరిగింది. ఈ పరీక్ష కోసం ప్రత్యేకంగా ప్రిపేర్ అయ్యాను. మంచి మార్కులు వస్తాయని నమ్మకం ఉంది. కొత్త కొత్త పదాలను నేర్చుకున్నాను. ఈ స్పెల్ బీ పరీక్షతో మంచి అనుభవం వచ్చింది.

– కె.వెంకటలక్ష్మి, 9వ తరగతి, ఠాగూర్ హైస్కూల్

వైరా, సత్తుపల్లిలో ఒక్కో నామినేషన్

వైరాలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గుగులోత్ తావుర్యా..



వైరాలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి తావుర్యా

వైరా: వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం ఒక నామినేషన్ దాఖలు అయ్యింది. కొణిజర్ల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గుగులోత్ తావుర్యా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి బి.సత్యప్రసాద్‌కు అందజేశారు.

సత్తుపల్లిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాతకోటి అరుణ..



ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పాతకోటి అరుణ

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలో మంగళవారం ఒక నామినేషన్ దాఖలు అయ్యింది. కొత్తగూడెంకు చెందిన పాతకోటి అరుణ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తికి అందించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

మధిర: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని తెలిపారు. మంగళవారం మధిర పట్టణంలోని లడక బజారులో కాంగ్రెస్ కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. హస్తం గుర్తుకు ఓట్లు వేసి భట్టిని ఆశీర్వదించాలన్నారు. ఆమె ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, ప్రజల సంక్షేమం జరుగుతుందని వివరిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. కార్యక్రమంలో మధిర మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి, పావని, నాయకులు పాల్గొన్నారు.

తుమ్మల, పొంగులేటిని కలిసిన మట్టా దంపతులు





పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్

సత్తుపల్లి: సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్‌లు ఖమ్మంలో మంగళవారం తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అదే విధంగా హైద్రాబాద్‌లో మాజీ ఎంపీ రేణుకాచౌదరిని కలిశారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌ను కేటాయించేందుకు సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న రాందాస్ నాయక్, నాయకులు

వైరా: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇటు తెలంగాణలో అటు పార్లమెంట్‌లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పీసీసీ ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం ఆయన వైరాలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలను కలుసుకుని మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, దానియేలు తదితరులు ఉన్నారు.

నాన్న కోసం.. ఇంటింటి ప్రచారం

ఎర్రుపాలెం: బీఆర్‌ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ కుమార్తె అభిజ్ఞ తన తండ్రి గెలుపునకు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరిస్తున్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి తన తండ్రిని గెలిపించాన్నారు. మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ శిరీష, జెడ్పీటీసీ కవితలు బీఆర్‌ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్ వలీ, నాయకులు పుల్లారెడ్డి, బాబుసా, హుస్సేన్, రవి, శ్రీను, చిరంజీవి, రవి తదితరులు ఉన్నారు.

9న భట్టి నామినేషన్



మధిర: మాట్లాడుతున్న మల్లు నందిని

మధిర/ఎర్రుపాలెం: మధిర అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ వేస్తారని ఆయన సతీమణి మల్లు నందిని విక్రమార్క, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మధిరలోని భట్టి క్యాంపు కార్యాలయంలో, ఎర్రుపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9న ఉదయం 11:45 గంటలకు నామినేషన్ వేస్తారని నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉదయం 9 గంటల వరకు మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని కోరారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, రైతులు, మహిళలు, యువకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, సూరంశెట్టి కిషోర్, యువనేత మల్లు సూర్య విక్రమాదిత్య, ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మున్సిపల్ కౌన్సిలర్ కోనా ధని కుమార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, నాయకులు టీవీ రెడ్డి, పారుపల్లి విజయ్ కుమార్, శీలం ప్రతాపరెడ్డి, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారావు, నర్సింహారావు, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, ఇస్మాయిల్, నాగిరెడ్డి, నాగేశ్వరరావు, నారాయణ, వెంకట్రామిరెడ్డి, వెంకటనర్సయ్య, రాజీవ్‌గాంధీ, జానీబాషా, వెంకటరత్నం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి కార్తీక మాసోత్సవాలు

మధిరరూరల్: ఈ నెల 14 నుంచి మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కార్తీకమాసోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు డిసెంబర్ 13 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు 6.36 గంటలకు కార్తీకదీపం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



వర్షిత్ నివేద్

ముదిగొండ: మండలంలోని పమ్మి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న దాసరి వర్షిత్ నివేద్ హ్యాండ్ బాల్ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇటీవల ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్14 బాల, బాలికల హ్యాండ్‌బాల్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యాడు. ఎంపికైన దాసరి వర్షిత్ నివేద్‌ను పమ్మి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రమణయ్య, పీఈటీ ఎన్.శిరీష, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

9న నూతనకల్‌లో న్యాయ సేవల దినోత్సవం

తల్లాడ: మండలంలోని నూతనకల్ గ్రామంలో ఈ నెల 9న న్యాయ సేవా సంస్థల ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ నిర్వహణ, ఉచిత న్యాయ సహాయం, అందరికీ న్యాయం అనే లక్ష్యంతో న్యాయ సేవాధికార సంస్థల చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టంపై మరింత అవగాహన కల్పించేందుకు నూతనకల్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ జావీద్‌పాషా పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

ఆశా కార్యకర్తలకు కిట్లు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా కార్యకర్తలకు మంగళవారం ...మ్ బేస్డ్ కేర్ ఫర్ యంగ్ చిల్డ్రన్స్ కిట్లను స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీరబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కిట్లు 3 నెలల నుంచి 15నెలల మధ్య వయస్సు ఉన్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శిరీషపూర్ణ, డాక్టర్ వెంకట్ లాల్, సిబ్బంది కాంతమ్మ, సదాశివరావు, రాణి తదితరులు ఉన్నారు.

సత్తుపల్లిలో కంటి వైద్య శిబిరం

సత్తుపల్లిరూరల్: జవహర్‌నగర్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఖమ్మం శరత్ కంటి ఆస్పత్రి సిబ్బంది శ్రీనివాస్, పృథ్వీ, రవికుమార్‌లు విశ్రాంత ఉద్యోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ముగ్గురిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి యూనిట్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కేశవరెడ్డి, అద్దంకి వెంకటరత్నం, రవిమోహన్, ప్రభుదాసు, యోగానంద్, చెంచిరెడ్డి, దాసు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా



వేంసూరు: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య, నాయకులు

వేంసూరు/తల్లాడ: వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తే సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత అగ్రగామిగా నిలుపుతానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మంగళవారం వేంసూరు మండలం కేంద్రంతోపాటు మర్లపాడులో, తల్లాడ పట్టణంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ హోటళ్లు, దుకాణాలు, పలు షాపుల వెంట తిరిగి తనకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నా సీఎం కేసీఆర్‌ను మరోసారి దీవించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదిహేనేళ్ల నుంచి సాధారణ కార్యకర్తలగా ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. ఎన్నికలు ఉన్నా.. లేకున్నా మీకు అండగా ఎవరు నిలబడ్డారో ఆలోచన చేయాలని కోరారు. తల్లాడలో టైలరింగ్ చేస్తూ.. వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. టైలర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, నాయకులు సంజీవరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, సోమిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మహేశ్వరరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, రాంబాబు, వైరా ఎఎంసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు వెంకట్‌లాల్, నాయకులు దాసురావు, చలపతి, రాజశేఖర్‌రెడ్డి, జీవీఆర్, వెంకటేశ్వర్లు, కనకయ్య, కోటారెడ్డి, కిరణ్‌బాబు, శివారెడ్డి, వెంకటయ్య, ఉదయ్, సుదర్శన్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

చింతకాని: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని జెడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ కోరారు. మండలంలోని వందనం, కొదుమూరు, రాఘవాపురం, లచ్చగూడెం, నేరడ, చింతకాని గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ మూడో సారి అధికారంలోకి వస్తుందని, మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింతకాని గ్రామానికి చెందిన కైలాసపు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి సానుభూతిని తెలిపి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రమేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్, బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

వైరారూరల్: బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. మండలంలో లక్ష్మీపురం, ముసలిమడుగు, కొండకొడిమ, ఖానాపురం, గోవిందాపురం, గన్నవరం, దాచాపురం, గరికపాడు, లింగన్నపాలెం తదితర గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాలు, మారుమూల గ్రామాలను పంచాయతీలుగా తీర్చిదిద్ది అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల్లో మా బావ మదన్‌లాల్‌ను గెలిపించి వైరా నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని ఆకాంక్షించారు. అంతకు ముందు బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్, రాములు నాయక్‌లకు మహిళలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బోయినపల్లి కృష్ణామూర్తి, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, ఆయా గ్రామాల సర్పంచులు అమ్మిక రామారావు, చింతనిప్పు సుధారాణి, దొంతెబోయిన శ్రీను, షేక్. షిరిఫర్దన్, బుద్ధా సురేష్, వేమిరెడ్డి విజయలక్ష్మీ, వేల్పుల జయరాజు, కోటా ఏలీషా బీఆర్‌ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, మోరంపూడి ప్రసాద్, వనమా విశ్వేశ్వరరావు, కాపా మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పొత్తు ధర్మాన్ని పాటించాలి



మాట్లాడుతున్న భాగం హేమంతరావు

చింతకాని: అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ పార్టీ మధ్య పొత్తు కుదరటంతో ప్రతీ కార్యకర్త పొత్తు ధర్మాన్ని పాటించాలని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పొత్తులో భాగంగా కొత్తగూడెం స్థానం నుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీ చేయనున్నారని, సాంబశివరావు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, గోవిందరావు, రవీంద్రబాబు, రవి, రాణి, రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు శ్రీరాములు, మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, సహాయ కార్యదర్శి గోపాలరావు పాల్గొన్నారు.

ప్రజాతంత్ర శక్తులను గెలిపించండి



మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి రమేష్

కొణిజర్ల: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతంత్ర శక్తులను గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రామనరసయ్యనగర్, అన్నవరం తుమ్మలపల్లి, తనికెళ్ల, అమ్మపాలెం, చిన్నగోపతి, పెద్దగోపతి, చిన్నమునగాల, కాచారం గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైరాలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలుపుకు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ బలపర్చిన సీపీఐ అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు కొత్తగూడెంలో పోటీ చేస్తున్నారన్నారు. అక్కడ పార్టీ శ్రేణులకున్న బంధువులు, స్నేహితులు ప్రతీ ఒక్కరిని కలిసి సాంబశివరావు గెలుపుకు కృషి చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కంపసాటి వెంకన్న, పాపగంటి సుదర్శన్, అజ్మీరా బాలాజీ, యాసా వెంకటేశ్వరరావు, గడల శ్రీనివాసరావు, జీవీ లక్ష్మీనారాయణ, చినవెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏన్కూరు/కారేపల్లి: టీపీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్‌నాయక్‌కు కాంగ్రెస్ వైరా ఎమ్మెల్యే టికెట్ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ అభిమానులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఏన్కూరు మండలంలోని కాంగ్రెస్ నాయకులందరూ ప్రధాన సెంటర్‌లో బాణసంచా కాల్చారు. అదే విధంగా కారేపల్లి మండలంలోని బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. అంతకు ముందు ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సక్రునాయక్, సాయిలు నాగయ్య, సాయి, సరేష్,గుర్రం రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు టోనీవీరప్రతాప్, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, భీముడు నాయక్, షేట్‌రాం, నాగవేణి, సఫావట్ నాగులు, బానోత్ రాంచందర్, తోటకూరి రాంబాబు, నరసింహారావు, వెంకన్న, రామారావు, కిషన్, రాంబాబు, జానీ, ఈర్యా, శ్రీనివాస్, గాంధీ, బాబురావు, అప్పారావు, కోటయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.